

2లో

## ఆర్టీసి నూతన కాంప్లెక్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే అన్నా


# RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

నవంబర్ : 05 ఆదివారం సంపుటి : 27 సంచిక : 245


## సామాజిక, సాధికారిక బస్సు యాత్రను జయప్రదం చేయండి

- ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి



అగ్ని న్యూస్,మార్కాపురం: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నడుస్తున్న సామాజిక, సాధికారిక బస్సు యాత్ర ఈనెల 6 న మార్కాపురం రానుందని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి ప్రజలకు పిలపునిచ్చారు. శనివారం తనక్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాల కాలంలో రాష్ట్ర ప్రభుత్వంఎస్సీ, ఎస్టీ,బిసి, మైనారిటీ తదితర అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం అవిరళ కృషి చేసిందని అన్నారు. గతంలో ఏ పాలకవర్గం చేయని విధంగా వైసిపి ప్రభుత్వం అట్టడుగు వర్గాలకు అధిక ప్రాధాన్యతను ఇచ్చిందని, అందులో భాగంగా నామినేటెడ్ పదవుల్లో 2లో

## అధికారులు..! దొంగ ఓట్లు తొలగించండి

- మాజీ ఎమ్మెల్యే కందుల



అగ్ని న్యూస్,మార్కాపురం: అధికారులు దొంగ ఓట్లను గుర్తించి, వాటిని తొలగించేందుకు దృష్టి సారించాలని టీడీపీ మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. బాబు షూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమం మార్కాపురం పట్టణంలోని 32వ వార్డులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు నిక్కచ్చిగా వ్యవహరించాలి అని అన్నారు. ఓటర్ వెరిఫికేషన్ లో తెలుగుదేశంనాయకులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని మార్కాపురం మాజీ శాసన సభ్యులు కందుల నారాయణ రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా వారు తెలుగుదేశం నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి భవిష్యత్తు గ్యారంటీ బాండ్లను పంపిణీ చేస్తూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ భవిష్యత్తులో తెలుగుదేశం ప్రభుత్వం 2లో

### పంటలు ఎండిపోతున్నా పట్టించుకోని

# అసమర్థుడు మన సిఎం

- ఎండిపోతున్న పంటలను పరిశీలించిన మాజీ మంత్రులు



6లో

## కోటగడ్డ లో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం




7లో

## ఆర్టీసి నూతన కాంప్లెక్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే అన్నా

అగ్ని న్యూస్,గిద్దలూరు: గిద్దలూరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన భవన కాంప్లెక్స్ ను గిద్దలూరు శాసన సభ్యులు అన్నారాంబాబు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహకులు పోకల వెంకట రాజు,వెంకట రాజి లను ఎమ్మెల్యే అన్నా అభినందించి శుభాకాంక్షలు తెలిపి వ్యాపారం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## సామాజిక, సాధికారిక బస్సు యాత్రను జయప్రదం చేయండి

60 శాతానికి పైగా అవకాశాలను కల్పించి వారికి ఉన్నత స్థానాన్ని కల్పించడం జరిగిందని అన్నారు.అంతేగాక మంత్రివర్గంలో 65 శాతానికి పైగా అణగారిన వర్గాలకు స్థానం కల్పించిన గొప్ప నేత వైయస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. అట్టడుగు వర్గాలకు ఒకవైపు రాజకీయంగా ఉన్నత అవకాశాలు కల్పించడమే గాక, మరోవైపు వారిలో ఆర్థిక పరిపుష్టి తో పాటు జీవన ప్రమాణాలను పెంపొందించేందుకు అనేక పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందని ఆయన గుర్తు చేశారు.ఈ సాధికారిక బస్సు యాత్రలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పార్లమెంటు సభ్యులు వై విజయసాయిరెడ్డి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున, రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ ఏ. సురేష్, బిసి రాష్ట్ర నాయకులు, మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి పార్థసారథి, రాష్ట్ర మైనారిటీ నాయకులు, కర్నూల్ నగర ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొననున్నారని అన్నారు. 6 తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు పట్టణంలోని డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద బహిరంగ సభ పెద్ద ఎత్తున జరుగుతుందని అన్నారు. ఈ బహిరంగ సభకు వైసిపి పార్టీకి చెందిన ఎంపీపీలు, జడ్పిటిసిలు, మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీటీసీలు, పంచాయతీ సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లతో పాటు ముఖ్య నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు.ఈ విలేకరుల సమావేశంలో వైసిపి పార్టీ రాష్ట్ర సెక్రటరీ డాక్టర్ ఎం. షంషిర్ అలీ భేగ్,మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, వైసీపీ పట్టణ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్.కె ఇస్మాయిల్, మార్కెట్ కమిటీ చైర్మన్ గోలమారి శ్రీనివాసరెడ్డి, తర్లుపాడు మండల కమిటీ అధ్యక్షులు మురారి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కౌన్సిలర్ బుస్సెట్టి నాగేశ్వరరావు, రమణారెడ్డి పాల్గొన్నారు.

## అధికారులు..! దొంగ ఓట్లు తొలగించండి

అమలు చేయబోయే సంక్షేమ పథకాల గురించి వివరించారు.వైసిపి ప్రభుత్వం కుట్రలతో కుతంత్రాలతో అక్రమంగా చంద్రబాబు నాయుడుని అరెస్టు చేసి జైల్లో 52 రోజులు నిర్బంధించారని, వచ్చే ఎన్నికల్లో గెలవలేమని వైసిపి నాయకులు గ్రహించారని, అందుకే దొంగ ఓట్లు చేర్చి గెలవాలని చూస్తున్నారని విమర్శించారు. బూత్ కన్వీనర్లు, బిఎల్ఎలు ప్రతి బూత్ లో అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఈనెల 4.5 తేదీలలో బి ఎల్ వో లు సదరు పోలింగ్ బూత్ లలో అందుబాటులో ఉంటారని మన బి ఎల్ ఏ లు , బూత్ కనీ్వనర్లు కొత్త ఓట్లు నమోదు చేయించాలని, దొంగ ఓట్ల ఏరివేత కార్యక్రమంలో కూడా పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం నాయకులు కందుల రామిరెడ్డి, వక్కలగడ్డ మల్లికార్జున, 32 వ వార్డు తెలుగుదేశం నాయకులు, 33 వ వార్డు కౌన్సిలర్ నాలికొండయ్య యాదవ్ , గఫార్, జాన్ డేవిడ్ , పఠాన్ కాసిం, ఎస్కే ఖాసీం వలి, కార్యకర్తలు పాల్గొన్నారు.

అగ్ని ఇప్పుడు మీ చేతిలో :

## అట్టహాసంగా గుంటక వనజాక్షి పుట్టిన రోజు వేడుకలు



అగ్ని న్యూస్, మార్కాపురం: రెడ్డి సంక్షేమ సేవా సంఘం సభ్యురాలు, మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ గుంటక వనజాక్షి పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. రెడ్డి సంక్షేమ సేవాసంఘం తరపున ముందుగా కేక్ కటింగ్ చేసి వికలాంగుడికి గుంటక వనజాక్షి చెన్నారెడ్డి వారి సహకారంతో నిత్యవసర సరుకులు, దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సేవా సంఘం కన్వీనర్ గుంటక సుబ్బారెడ్డి , గుంటక చెన్నారెడ్డి, గోరంట్ల చిన్న వెంకటరెడ్డి, వెన్న వెంకట్ రెడ్డి, కుందూరు రమణారెడ్డి, ఆర్ వి సుబ్బారెడ్డి, గోలమారి కాశిరెడ్డి, కందుల లక్ష్మిరెడ్డి, రావి చెంచిరెడ్డి, గోగిరెడ్డి వెంకట్ నారాయణ రెడ్డి, కందుల బలరాంరెడ్డి, సి హెచ్. రామిరెడ్డి , వై వెంకట్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## కురిచేడు లో క్షుద్ర పూజల కలకలం



అగ్ని న్యూస్,దర్శి: నియోజకవర్గం లోని కురిచేడు మండలంలో ఇటీవల కాలంలో రోజుకో కొత్త తరహా సంఘటనలు వెలుగుచూస్తున్నాయి. తాంత్రిక పూజలు, విచిత్రమైన ముగ్గులు వేస్తూ గుర్తు తెలియని వ్యక్తులు ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నారు. ఇప్పటికే మండలంలో పలుమార్లు ఇదే ఘటన చోటు చేసుకోగా మరోసారి అదే తరహా సంఘటన వెలుగు చూసింది. ఆవుల మంద వెళ్లే దారిలో విచిత్రమైన ముగ్గులు వేసి వాటిపైన రంగులు చల్లి, క్షుద్ర పూజలు చేసి ఉన్న ఆనవాళ్లు ఉండడంతో అటుగా వెళ్లే ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇది కేవలం ప్రజలను భయాందోళనకు గురిచేసేందుకేనా లేదా క్షుద్ర పూజలు ఏమైనా చేస్తున్నారా అనే ప్రశ్నకు సమాధానం దొరకాల్సి ఉంది.



## హెల్మెట్ ధారణతో ప్రాణాలకు రక్షణ

అగ్ని న్యూస్, త్రిపురాంతకం: ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని ఏఎస్ఐ భాస్కర్ రెడ్డి తెలిపారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఏఎన్ఎం ప్రమీల జ్ఞాపకార్థం అన్న సముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఫార్మాసిస్టు అమర్చంద్ ఆధ్వర్యంలో మండలంలోని కొత్త అన్న సముద్రం, మేడపి గ్రామాల్లో రోడ్డు ప్రమాదాలపై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ లేకుండా నిర్లక్ష్యం వహిస్తే ఆ కుటుంబం సభ్యుడిని కోల్పోవడంతో పాటు అనాధగా మారుతుందని ఫార్మసిస్టు అమర్చంద్ తెలిపారు. కావున ద్విచక్ర వాహనంపై ప్రయాణించేటప్పుడు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా సిహెచ్ఓ రామకృష్ణ హెల్మెట్ ధరించకపోతే తలకు జరిగే ప్రమాదాన్ని డెమో ద్వారా ప్రదర్శించారు. అనంతరం ఫార్మసిస్ట్ అమర చందు తన సొంత నిధులతో హెల్మెట్లను ఏఎస్ఐ భాస్కర్ రెడ్డి, ప్రమీల కుటుంబ సభ్యులు చేతులు మీదుగా ద్విచక్ర వాహనదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారులు అరుణ్ కుమార్, స్నేహ మాధురి, యం ఎల్ పి హెచ్ లు, ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమించి బాణసంచా విక్రయించే వారిపై చట్ట ప్రకారం చర్యలు



– జిల్లా ఎస్పీ మలిక గర్గ్

అగ్ని న్యూస్, ఒంగోలు: దీపావళి పండుగ నేపథ్యంలో నిబంధనలను అతిక్రమించి టపాసులు విక్రయించినా, నిల్వ ఉంచినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ మలిక గార్గ్ తెలిపారు. జిల్లాలో బాణసంచా తయారీ లేదా విక్రయాలు లైసెన్సు కల్గిన వారు ప్రభుత్వ నియమ నిబంధలనకు లోబడి ఉండాలని, బాణసంచాలు పేలుడు పదార్థాలు ఇంట్లో నిల్వ ఉంచరాదని, బహిరంగ ప్రదేశాల్లో నిర్ణీత కొలతల మేరకు ప్రత్యేక దుకాణాలు ఏర్పాటు చేసుకోని విక్రయించు కోవాలని సూచించారు. షాపుల వద్ద మండే స్వభావం కల్గిన వస్తువులు ఉంచరాదని, నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా సిద్ధంగా ఉంచుకోవాలని, బాణసంచా దుకాణాలకు దూరంలో వాహనాలను నిలుపుకునేలా చూసుకోవాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘన జరిగితే చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పరిశీలించిన సీనియర్ మెడికల్ ఆఫీసర్



అగ్ని న్యూస్, గిద్దలూరు: గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలో నంద్యాల రోడ్డు అర్బన్ సచివాలయం పరిధిలోని జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ హెల్త్ కార్యక్రమం కోట గడ్డ అర్బన్ హెల్త్ క్లినిక్ సెంటర్ పరిధిలో ఏర్పాటు చేశారు. ఈ మెడికల్ హెల్త్ క్యాంప్ లో ఏర్పాటు చేసిన ఆరోగ్య పరీక్షలను,ఈసీజి, కంటి వెలుగు, రక్త పరీక్షలు, మందుల వివరాలను గిద్దలూరు సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ వివరాలను అడిగి తెలుసుకొని డాక్టర్లకు, ఆరోగ్య సిబ్బందికి తగిన సూచనలు సలహాలు తెలియజేశారు.

## భూపతిపల్లె లో బాబుకు కందుల వసంతమ్మ కు నీరాజనం



అగ్ని న్యూస్, మార్కాపురం రూరల్: మండలంలోని భూపతిపల్లె గ్రామంలో శనివారం మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి సతీమణి కందుల వసంతలక్ష్మి బాబు షూరిటీ –భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామం లో ప్రజలు పెద్ద ఎత్తున వసంతమ్మ కు నీరాజనం పలికారు.
ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ భవిష్యత్తుకు గ్యారెంటీ బాండ్లను పంపిణీ చేస్తూ భవిష్యత్తు గ్యారెంటీ పదకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి రామానుజుల రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ కాకర్ల శ్రీనివాసులు , కాకర్ల రాజేశ్వరి,భూపతి పల్లి మాజీ సర్పంచ్ గోలమారి మల్లీశ్వరి నాసర్ రెడ్డి, దూదేకుల మస్తానయ్య, రమణారెడ్డి, మార్కాపురం మండలం తెలుగుదేశం నాయకులు,భూపతిపల్లె గ్రామ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో: అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

ఉలిచి గ్రామంలో అట్టహాసంగా

# జనం కోసం జనార్ధన్



అగ్ని న్యూస్,ఒంగోలు : తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం ఇచ్చిన పిలుపు మేరకు జనం కోసం జనార్ధన్, బాబు షూరిటీ భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమం మండలం లోని ఉలిచి గ్రామంలో శనివారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ పాల్గొని ఇంటింటికి వెళ్లి భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను, గత ప్రభుత్వంలో అభివృద్ధి చేసిన కరపత్రాలను పంపిణీ చేశారు. జగన్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమం లో నాయకులు కార్యకర్తలు ,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కంభంలో మోస్తరు వర్షం



అగ్ని న్యూస్, కంభం: కంభం మండల పరిసర ప్రాంతాలలో సరైన వర్షాలు లేక పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్న తరుణంలో శనివారం కురిసిన ఓ మోస్తరు వర్షం రైతన్నలలో ఆనందాన్ని నింపింది. ఉదయం నుంచి కంభం పట్టణం పరిసరాల్లో దట్టమైన మేఘాలు అలుముకొని ఉన్నాయి. మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో అకస్మాత్తుగా వాతావరణం లో మార్పులు చోటుచేసుకుని ఓ మోస్తరు వర్షం కురిసింది.



# ప్రకృతి విపత్తులపై శిక్షణ శిబిరం

అగ్ని న్యూస్, కంభం:కంభం పట్టణం లోని శ్రీ సాధన(సి ఎల్ ఆర్) విద్యాసంస్థల ప్రాంగణంలో శ్రీ సత్య సాయి సేవా సమితి వారి ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు విపత్తుల నిర్వహణ శిక్షణ శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో విపత్తులు వస్తే ఎలా ఎదుర్కోవాలో విద్యార్థులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల బృందం, సత్యసాయి సేవా సమితి సభ్యులు, కళాశాల విద్యార్థులు,సత్య సాయి సేవా సమితి కన్వీనర్ పి.కృష్ణమోహన్,స్టేట్ డి యం. ట్రైనర్ బండి సురేష్, జిల్లా ఫ్యాకల్టీ తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయం తోనే మండల పరిషత్ అభివృద్ధి

## - ఎంపీడీవో తోట చందన



అగ్ని న్యూస్, మార్కాపురం: మండలం ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యమని ఎంపీడీవో చందన పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం జరిగిన సమావేశంలో ఎంపీడీవో ముందుగా ఇటీవల మృతి చెందిన నికరంపల్లె ఎంపీటీసీ తిరుమలరెడ్డి వేమారెడ్డికి నివాళులర్పించారు. అనంతరం మండలంలో జరుగుతున్న సచివాలయ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. పాఠశాలలలో డ్రాప్ ఔట్స్ విద్యార్థులు గుర్తించి, గ్రామాలలో పాఠశాలలకి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే బాల్యవివాహాలను అరికట్టాలని చిన్న వయసులో పెళ్లి చేయటం వలన మానసికంగా ఇబ్బందులకు గురవుతారని గ్రామాలలో బాల్యవివాహాలని అడ్డుకునే దానికి ప్రజాప్రతితులు సహకారం ఎంతైనా ఉందని తెలిపారు. అనంతరం ఎంపీపీ పోరెడ్డి అరుణా చెంచిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి నారు బాపన్ రెడ్డి , వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల కొండయ్య, ఎంపిటిసిలు సర్పంచులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### సారు చెపితేనే బిల్లు ఆమోదం!

సర్వసభ్య సమావేశంలో విచిత్రమైన సంఘటన జరిగింది. ఏ బిల్లు ఆమోదం చేయాలన్న సారు చెప్పాల్సిందే ... సారుకు చెప్పకుండా ఏ బిల్లు ఆమోదానికి సహకరించను అని మండల పరిషత్ అధ్యక్షురాలు తెగేసి చెప్పడం సంచలనం అయింది. శనివారం జరిగిన సమావేశంలో కార్యాలయ జనరల్ ఖర్చులకు మాత్రమే బిల్లు ఆమోదించారు.

## గిద్దలూరు లో ఓటు పై ప్రత్యేక ప్రచారం



అగ్ని న్యూస్, గిద్దలూరు:18 సం.లు నిండిన వారి కొత్త ఓటు నమోదు దరఖాస్తు ఫారాన్ని శనివారం బూత్ లెవెల్ ఆఫీసర్లు స్వీకరించారు. జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాలతో రిటర్నింగ్ అధికారుల పర్యవేక్షణలో ఓటు పై ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గిద్దలూరు నగర పంచాయితీ సచివాలయ జేఏసీ కన్వీనర్ ఈశ్వర్ నాయుడు కార్యక్రమంలో నూతన ఓటర్ లిస్టు ని పరిశీలించారు. 18 సంవత్సరాలు నిండిన వారి నూతన ఓటరు దరఖాస్తు ఫారాలను,ఓట్ల లో మార్పులు, చేర్పులు, అర్హత కలిగి ఉండి 18సం రాలు నిండిన వారికి కొత్త ఓటు నమోదు వంటి వాటిని స్వీకరించారు. బూత్ లెవెల్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో శనివారం ప్రారంభించిన ఈ కార్యక్రమం ఆది వారం సైతం జరగనుంది. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 వరకు బూత్ లెవెల్ ఆఫీసర్లున్ని పోలింగ్ కేంద్రాలలో అందుబాటులో ఉండి దరఖాస్తులను స్వీకరిస్తారు. ఈ కార్యక్రమంలో బూత్ లెవెల్ ఆఫీసర్లు కూడా పాల్గొన్నారు.

## జగనన్న పాలనలోనే మహిళలకు ఆర్థిక చేయూత



- మహిళలకు పెరటి కోళ్ళు,
కుట్టు మిషన్ లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అన్నా

అగ్ని న్యూస్, కంభం: ముఖ్య మంత్రి వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి పాలనలోనే మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందారని గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. శనివారం కంభం లోని బెస్త కళ్యాణ మండపంలో డిఆర్డీఏ వైస్సార్ క్రాంతి పథం శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఎమ్మెల్యే అన్నా పాల్గొన్నారు. అనంతరం అర్హులైన మహిళలకు పెరటి కోళ్ళు, కుట్టు మిషన్ లను ఎమ్మెల్యే అన్నా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెంది తమ కుటుంబాలకు చేదోడుగా నిలవాలన్నారు. జగనన్న పాలనలో మహిళలకు అనేక రకాల సంక్షేమ పథకాలను అందచేస్తూ వారికి అండగా నిలిచారన్నారు రాబోయే ఎన్నికల్లో ప్రతి మహిళ జగనన్న కు, మాకు తమ తోడ్పాటు అందించాలన్నారు. ఈ కార్యక్రమం లో పలువురు ప్రజా ప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పలు శాఖల అధికారులు, పొదుపుగ్రూప్ మహిళలు పాల్గొన్నారు.

# సచివాలయ ఉద్యోగులు పని వేళలను పాటించాలి

- స్పందనలో అర్జీలను స్వీకరించి త్వరితగతిన పరిష్కరించాలి
- యం పి పి బెజవాడ పెద్ద గురవయ్య



అగ్ని న్యూస్, పెద్దారవీడు: సచివాలయ ఉద్యోగులు పని వేళలను పాటిస్తూ, స్పందనలో వచ్చిన అర్జీలను స్వీకరించి త్వరిత గతిన పరిష్కరించాలని యం పి పి బెజవాడ పెద్ద గురవయ్య తెలిపారు. శనివారం మండల పరిధిలోని పెద్దారవీడు గ్రామ సచివాలయాన్ని మండల పరిషత్ అధ్యక్షులు బెజవాడ పెద్ద గురవయ్య ,ఎంపిడిఓ రాజుకుమార్ లు సర్పంచ్ దుగ్గెం చిన్నమ్మ, ఎంపీటీసీ గొట్టం. వేణుగోపాల్ రెడ్డి తో కలిసి ఆకస్మిక తనిఖీ చేసి సచివాలయంలో ఉన్న పలు రికార్డులు, రిజిష్టర్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగులతో మాట్లాడుతూ ప్రతి సచివాలయ ఉద్యోగి మూడు గంటల నుంచి ఐదు గంటల వరకు సచివాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండిస్పందనలో వచ్చే ఫిర్యాదులను స్వీకరించాలని అన్నారు. అలాగే విధినిర్వహణలో బయటికి వెళ్తే కచ్చితంగా మూమెంట్ రిజిస్టర్ లో నమోదు చేయాలని,అలా చేయకుంటే ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. అనంతరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్లి ఉపాధ్యాయులు సరైన బోధనలు, సదుపాయాలు ఉన్నాయా ,లేవని విద్యార్థులను అడిగి విద్యార్థులు అన్ని సదుపాయాలు బాగున్నాయని ఎంపీడీవో, ఎంపీపీ కి తెలపడంతో సంతృప్తి వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుగ్గెం చిన్నమ్మ, ఎంపీటీసీ గొట్టం. వేణుగోపాల్ రెడ్డి, మండల వైసిపి నాయకులు కాసు వెంకటరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ దూదేకుల కాశయ్య,పంచాయతీ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్, విఆర్ఓ వెంకట్ రెడ్డి, వైఎస్సార్సీపీ కార్యకర్తలు,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి విద్యార్థి దేశం పట్ల శ్రద్ధ కలిగి ఉండాలి

అగ్ని న్యూస్, ఒంగోలు: ప్రతి ఒక్కరు దేశం పట్ల శ్రద్ధ , భక్తి కలిగి ఉండాలని రామకృష్ణ మఠం స్వామీజీ శ్రీ శ్రీ శ్రీ అర్చనానంద స్వామి మహారాజ్ ప్రభోదించారు. శనివారం పట్టణంలోని ఆంధ్ర కేసరి విద్యా కేంద్రం (ఎకెవికె ) కళాశాలలో విద్యార్థుల ఉద్దేశించి ప్రసంగించారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులను, గురువులను గౌరవించి ఉన్నతమైన లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. దేశభక్తిని జాతీయతను కలిగి ఉండి ఈ దేశం పట్ల భక్తి శ్రద్ధలతో జీవించాలన్నారు. భారతదేశంలో భారతీయులుగా మనము జన్మించడం పూర్వజన్మ సుకృతం అన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యక్ష కార్యదర్శులు మండవ నాగేశ్వరరావు,చెంచురామయ్య, రామకృష్ణ సేవా సమితి ప్రకాశం జిల్లా అధ్యక్షులు మూర్తి పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# పంటలు ఎండిపోతున్నా పట్టించుకోని అసమర్థుడు మన సిఎం

అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: పశ్చిమ ప్రకాశం జిల్లాలో పంటలు ఎండిపోతున్నా,రైతులు గగ్గోలు పెడుతున్నా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి కనిపించడం లేదని, ఇంతటి అసమర్థ ముఖ్యమంత్రి ని ఎప్పుడూ చూడలేదు అని మాజీ మంత్రులు, టీడీపీ నాయకులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పత్తిపాటి పుల్లారావు లు పేర్కొన్నారు.యర్రగొండపాలెం నియోజకవర్గంపెద్దారవీడు మండలం మద్దలకట్ట గ్రామ సమీపంలోని మాచరాజుకుంట వద్ద ఎండిపోతున్న పొగాకు, మిర్చి పంటలను తెదేపా స్టీరింగ్ కమిటీ బృందం శనివారం పరిశీలించారు. బృందంలో మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పత్తిపాటి పుల్లారావు, రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, నల్లమిల్లి రామకృష్ణరెడ్డి, యర్రగొండపాలెం టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబులు ఉన్నారు.ఈ సందర్భంగా పంటలు నష్టపోయిన రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో లక్షల ఎకరాల పంట నష్టపోయి రైతులకు అప్పులే మిగిలాయని తెలిపారు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తిచేయకుండా పశ్చిమ ప్రకాశం రైతులను మోసం చేశారని సిఎం జగన్ మోహన్ రెడ్డి పై మండిపడ్డారు.కరువు మండలాలుగా ప్రకాశం జిల్లాని ప్రకటించకపోవడం సిగ్గుచేటని మాజీ మంత్రులు వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి నాయకులు పాల్గొన్నారు.







పంతులు
మెస్
యన్.యస్.నగర్, మార్కాపురం
టి.శివకేశవ
9885934854, 6281798511

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)




# కోటగడ్డ లో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం



అగ్ని న్యూస్, గిద్దలూరు: గిద్దలూరు నగర పంచాయతీ,ఎనిమిదవ సచివాలయం పరిధిలోని కొటగడ్డ యుపి యస్సీ వైద్యశాల అవరణ లో జగనన్న ఆరోగ్య సురక్ష ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గిద్దలూరు శాసనసభ్యులు అన్నా వెంకట రాంబాబు హాజరై ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం పౌష్టికాహార స్టాల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాల వారి ఆరోగ్యమే జగనన్న సురక్ష ప్రధాన లక్ష్యం అని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ప్రతి గడప గడపకు వైద్యులు, వైద్య సిబ్బంది ప్రజల వద్దకు నాడి పట్టి మెరుగైన నాణ్యమైన వైద్యసేవలు అందించాలనే దృఢ నిశ్చయంతో శ్రీకారం చుట్టిన అద్భుతమైన, బృహత్తర కార్యక్రమం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అన్నారు. ఆరోగ్య పరీక్షలతో పాటు హెల్త్ స్క్రీనింగ్ రికార్డులను డిజిటలైజ్ చేయడం ద్వారా పేదల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధకు శ్రీకారం చుట్టారు అని అన్నారు. తెలుగు నాట మహానేత డాక్టర్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఆరోగ్యశ్రీ రూపంలో ఇప్పుడు సీఎం వైఎస్ జగన్ సారథ్యంలో ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజా ఆరోగ్య వ్యవస్థకు జీవం పోశారు అని ఎమ్మెల్యే అన్నా కీర్తించారు. దేశంలోని కోట్లాది మంది ప్రజలు కేవలం అనారోగ్యంతో సరైన వైద్యం అందక వైద్య ఖర్చులు భరించలేక పేదరికంలోకి వెళ్ళిపోతున్నారు అని,అలాంటి సమయంలో జగనన్న ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేయడం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య ,వైస్ చైర్మన్లు ఆర్ డి రామకృష్ణ,కె. దీపిక, నగర పంచాయతీ కమిషనర్ రామకృష్ణయ్య,తహసిల్దార్ సీతారామయ్య, కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు, జెసిఎస్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)